

# TITLE: FOR THE MAN WHO GAVE THE BOON OF EDUCATION…AN EQUIVALENT HONOUR.

Those were the early days of Independent India, when this great man, Dr. Abdul Haq took the first step for the establishment of an institution in Kurnool. Such a person's name is once again occupying the centre stage, today. The Urdu University, whose foundation stone was laid in Orvakal, in an area of 125 acres, was named after Dr. Abdul Haq. This was announced by Chandra Babu Naidu, Chief Minister of Andhra Pradesh, while laying the foundation stone.

With this, there arose the question in the hearts of the people of the district. Who is this man? He is none other than the founder of OSMANIA COLLEGE. He was born in Kurnool. His primary and higher education was from Municipal High School, Kurnool. Thereafter, he did his graduation and P.G. from Madras. He then went to Oxford for his D.Phil. After his education, he worked as the Pro Vice Chancellor of Aligarh Muslim University and later became the Chairman of the Madras Public Service Commission. But these positions did not bring him any satisfaction. This led to the establishment of OSMANIA COLLEGE IN July, 1947, for the education of the people of his native district. He relentlessly strived for the education of the people of his district. He was the guiding star of education for the people of Kurnool in Independent India. This college has provided higher education to many poor students. The students of this institution have reached great heights in their lives. One of them is the present Deputy Chief Minister of Andhra Pradesh, Sri. K. E. Krishna Murthy Garu.





The Management expressed their gratitude to him, at his residence, on Tuesday. Among those who met him were Mrs. Azra Javed, Secretary & Correspondent, Dr. Y. Narasimhulu, Vice Chancellor, Rayalaseema University and Dr. Javed Rasheed, President, Anjuman-e-Islamia

## విద్యా ప్రదాతకు..

# సముచిత గౌరవం



- ఉర్దూ యూనివర్సిటీకి డాక్టర్ అబ్దుల్‌హక్ నామకరణంపై హర్షం
- ఉస్మానియా కళాశాల స్థాపకుడు ఆయనే.. ● జిల్లాలో విద్యాభివృద్ధికి నిరంతర కృషి

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు):

డాక్టర్ అబ్దుల్‌హక్.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో కర్నూలు జిల్లాకు చదువు అందించాలనే లక్ష్యంతో మొదటి అడుగు వేసిన మహోన్నత వ్యక్తి. అలాంటి వ్యక్తి పేరు మరో సారి తెరపైకి వచ్చింది. కర్నూలు సమీపంలోని ఓర్వకలులో 125 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఉర్దూ యూనివర్సిటీకి డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ యూనివర్సిటీ అని నామకరణం చేశారు. సోమవారం యూనివర్సిటీ శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని ప్రకటించారు. దీంతో ఎవరీ డాక్టర్ అబ్దుల్ హక్ అనే ప్రశ్న జిల్లా ప్రజల మనసును తొలుస్తోంది. ఆయన ఎవరో కాదు ఉస్మానియా కళాశాల వ్యవస్థాపకులు. ఈయన కర్నూలులో జన్మించారు. కర్నూలు మునిసిపల్ పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత విద్యను అభ్యసించారు. అనంతరం మద్రాసులో గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుషన్ కోర్సును పూర్తిచేశారు. ఆతర్వాత ఇంగ్లండ్‌కు వెళ్లి ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి డీ.ఫిల్ పట్టాను పొందారు.





### ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించింది



జిల్లా విద్యాభివృద్ధి కోసం ఉద్యోగాన్ని వదులుకొని ఉస్మానియా కళాశాలను స్థాపించారు. వేలాది మంది పేద విద్యార్థులకు విద్య అందించారు. ఎంతోమంది ఉన్నత స్థానంలో ఉన్నారు. ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించి ఉర్దూ యూనివర్సిటీకి నామకరణం చేయడం సంతోషించదగ్గ విషయం.

–అజ్రా జావేద్, ఉస్మానియా కళాశాల చైర్మన్

### 1947లో ఉస్మానియా కళాశాల స్థాపన

విద్యాభ్యాసం పూర్తయ్యాక మొదట అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ప్రొ.వైస్ చాన్స్‌లర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం మద్రాసు పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించారు. వాటితో సంతృప్తి చెందక తాను జన్మించిన జిల్లా ప్రజల విద్యాభివృద్ధి కోసం 1947 జూలైలో ఉస్మానియా కళాశాలను స్థాపించారు. జిల్లా ప్రజల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ వచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వేళలో కర్నూలు ప్రజల చదువుకు చుక్కాని అయ్యారు. ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించారు. ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి కూడా ఉస్మానియా కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. ఉస్మానియా కళాశాల యాజమాన్యం మంగళవారం ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తిని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేఈని కలిసిన వారిలో ఉస్మానియా కళాశాల కార్యదర్శి అండ్ కరస్పాండెంట్ అజ్రాజావేద్, రాయలసీమ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ వై.నరసింహులు, అంజుమనే–ఏ–ఇస్లామియా అధ్యక్షుడు డాక్టర్ జావేద్ రషీద్ తదితరులు ఉన్నారు.

## 125 ఎకరాల్లో ఉర్దూ యూనివర్సిటీ

- అబ్దుల్‌హక్ విశ్వవిద్యాలయంగా నామకరణం
- కర్నూలులోనే మైనార్టీ స్టడీ సర్కిల్
- 900 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్
- త్వరలోనే డోన్‌లో మైనింగ్ స్కూల్ ఏర్పాటు
- జన సమీకరణకు దూరంగా తెలుగు తమ్ముళ్లు
- విద్యార్థులు, డ్వాక్రా సంఘాలపైనే ఆధారం

సాక్షి ప్రతినిధి, కర్నూలు:

'కర్నూలు సమీపంలోని ఓర్వకల్లులో 125 ఎకరాల్లో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్నా. ఈ యూనివర్శిటీకి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయంగా నామకరణం చేస్తున్నా. ఎస్సీ, బీసీ స్టడీ సర్కిల్ తరహాలో మైనార్టీ స్టడీ సర్కిల్‌ను కూడా కర్నూలులోనే ఏర్పాటు చేస్తాం. కడప జిల్లాతో పాటు కర్నూలులోనూ

మిగతా 2వ పేజీలో ▶